నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES






## హరీశ్వర్‌రెడ్డికి ఘన నివాళి

సెంటర్ స్ప్రెడ్‌లో..

బీఆర్ఎస్ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ద్వాదశ దినకర్మ పరిగిలో మంగళవారం జరిగింది. మంత్రులు మహేందర్‌రెడ్డి, సబితా రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీలు జి.రంజిత్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలె యాదయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళుల ర్పించారు. హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డిలను పరామర్శించారు.

– పరిగి, అక్టోబర్ 3

సెంటర్ స్ప్రెడ్‌లో..



# ఆడబిడ్డలు.. మెచ్చేలా.. నచ్చేలా..

**విభిన్న డిజైన్లలో రూపుదిద్దుకున్న 'బతుకమ్మ' చీరలు**

- ప్రతీ ఏడాది ఆడబిడ్డలకు దసరా కానుకగా చీరలను అందజేస్తున్న ప్రభుత్వం
- రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా 7,37,646 మందికి చీరలను పంపిణీ చేయాలన్నది లక్ష్యం
- తొలి విడుతలో జిల్లాకు చేరిన 3,97,000 చీరలు
- గొడౌన్ల నుంచి మండలాలు, మున్సిపాలిటీలకు తరలింపు
- నేటి నుంచి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ
- సర్వం సిద్ధం చేసిన జిల్లా అధికారులు

8



తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. ఈ పూల జాతరను ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో రాష్ట్ర సర్కార్ ప్రతీ ఏడాది చీరలను కానుకలుగా ఇచ్చి వారిలో ఆనందాన్ని నింపుతున్నది. ఈ ఏడాది బతుకమ్మ చీరలు విభిన్నమైన 250 డిజైన్లతో అద్భుతంగా రూపుదిద్దుకోగా, ఇప్పటికే పౌరసరఫరాల శాఖ ద్వారా గొడౌన్ల నుంచి మండలాలు, మున్సిపాలిటీలకు చేర్చింది. నేటి నుంచి రేషన్ దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. రకరకాల రంగులతో అందంగా, నాణ్యతగా సిరిసిల్ల కార్మికులతో నేసిన చీరలు ఆడబిడ్డలు నచ్చేలా.. మెచ్చేలా ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 5.59 లక్షల ఆహార భద్రతా కార్డులు ఉండగా, 18 ఏండ్లు నిండిన 7,37,646 మందికి చీరలను అందించాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకున్నది. బుధవారం కౌకుంట్లతో పాటు శంకర్‌పల్లి మున్సిపాలిటీలో మంత్రి సబితారెడ్డి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తొలి విడుతలో భాగంగా జిల్లాలో 3,97,000 మందికి చీరలను పంపిణీ చేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

– రంగారెడ్డి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)

# గ్రామీణ రోడ్లకు ప్రాధాన్యత

- సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు అధిక నిధులు
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు
- ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పి.మహేందర్‌రెడ్డి
- మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామం నుంచి వెంకటాపూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



మొయినాబాద్‌లోని కనకమామిడి గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

7

- సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో తెలంగాణ నంబర్‌వన్
- 'పల్లె ప్రగతి'తో గ్రామాల రూపురేఖలు మారాయి..
- 'మిషన్ భగీరథ'తో ఇంటింటికీ తాగునీరు సరఫరా అవుతున్నది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కేశంపేట మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



మంగళిగూడెం–లింగంధన వరకు నిర్మించనున్న రెండు లేన్ల బీటీ రోడ్డు పనుల శిలాఫలకాన్ని అల్వాలలో ప్రారంభిస్తున్న మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్